

జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- శ్వాసకు ఆధారమై **ఉన్న** నేను - దేవుడు. (సర్వగతమైన నేను)

  శ్వాసను ఆధారం **చేసుకుని** ఉన్న నేను - జీవుడు. (వ్యక్తిగత నేను)

- మాట ఆగితే **మనసు** మూగ పోతుంది.

  మనసు మూగబోతే **ఆత్మ** తేట పడుతుంది.

- సత్యాసత్యములు **రెండు** అసత్యమే.,

  సత్యాసత్యములను గుర్తించే '**తానే**' సత్యము.

- ఇతర సత్సంగాలు **భగవంతుణ్ణి** ఘనపరుస్తాయి.

  మన సత్సంగం '**నేను**'ను ఘనపరుస్తుంది.

- నీవు అజ్ఞానాన్ని **జయిస్తే** ఇదంతా నీ '**లీల**'గానే గోచరిస్తుంది.

  లేదంటే ఎవరో సృష్టించిన '**గోల**'గా అనిపిస్తుంది.

- **కర్మాచరణం** వలన బంధం కలగదు,

  **కర్తృత్వ భావన** వలన బంధం కలుగుతుంది.

- నిరంతరం **మార్పులతో** కూడిన 'ప్రకృతి' ప్రయాణం...

  ఎట్టి మార్పులు లేని **నిశ్చలత్వమైన** 'ఆత్మ' వైపుకే.